# హేమంతఋతువు

## (నాటిక)

శ్రీ విశ్వనాధ సత్యనారాయణ యమ్. ఎ.

(10—11—40 ని ఆల్ ఇండియా రేడియో మద్రాస్ నుండి బ్రాడ్ కాస్టు చేయబడినది).

పద్మిని — సుందరమ్మ
కుముదిని — వరలక్ష్మి
హేమంతలక్ష్మి — విమలకుమారి
సరోదేవి — హేమలత

పద్మిని:—(కీర్తన) ఈవియోగ జలధీ -ఎ
ట్లీదగలనో కానీ
లేదు సౌఖ్యపదధీ - స్వ
ర్గాది సుఖమె కానీ
నావియోగభరభావనమింతయే
భావమందెఱుగపట్టనిలోకము
నేను పద్మినిని, భానుడు నాపతి
పూని మాపరిణయముంగొనియాడెరు-
ఊగి మాకుమాకు సంయోగమె లేదను
అతడుమింటిలో, నేనుమంటిలో
ప్రేమకొలది కరములు చూచుటయే
ఊది కలిసికొను నొక్కలిప్తయే
ఈవియోగజలధీ—

కుముదిని:—పద్మినీ! నిన్ను జూస్తే జాలి వేస్తోంది. నీతీరని వెతజూస్తే యినుమే కరిగిపోతుంది.

పద్మిని:—కుముదినీ! ఎప్పుడును వివాహము, వివాదము సమానులనడుమనే శోభించునందురు. నాతల్లితండ్రులు నాకన్యాయము చేసినారు — కొండ యెక్కినాడని, రత్నకాంతుల మిసిమి చిమ్ముచున్నాడని, సంధ్యాకాలచ్ఛవుల పేరి రత్నరాసులుకలవాడని, ఏడు గుర్రాల బగ్గీపైనెసక మెసగువాడని, కాలమున కధికారియని, తనయందున్న ప్రీతిచిన్న జలబిందువుకును యాస వదలుకొని యప్పనము పెట్టి నన్నతని కిచ్చి వివాహముచేసిరి. ఎప్పుడును నాపుట్టింటిసొమ్ము దోచుకొనుటయే కాని, నన్ను వచ్చి యాదరించుట లేదు. తనకడకు తీసికొనిపోవుట లేదు. అల్లుడు వచ్చినాడని ముద్దో—ముచ్చటో— నా తల్లిదండ్రులకు లేకపోయినది. ఇంక నేనా?

కుము:— పాపము! ఎప్పుడూ కలకలలాడుతూవుండే నీముఖపద్మంలో కన్నీటి చుక్కలుచూస్తే జాలివేస్తుంది కాని నిరాశవద్దు! ఎప్పటికైనా నీనాధునికి నీమీద ప్రేమరాకమానదు.

పద్మి:—నాకీసంబంధముచేసి నా తల్లిదండ్రులు నాకును, సుఖమునకును వేయి ఆమడలదూరము కలిగించిరి. యీసంబంధము చేసినందుకు నాతలిదండ్రులను నిందింతునా? నాకర్మను నేనే నిందించుకొననా?

కుము:—అదిగో! మీఅమ్మ సరోదేవి వచ్చుచున్నది. నీమొగములో నేమాత్రము విషాదరేఖ కనిపించినను ఆమె యెంతయేనొచ్చుకొనును.

పద్మి:—ఆమెకోసము నేనెంతయో సుఖముగా నున్నట్లభినయింతును. అయినను నామెయెట్లు గ్రహించునో, గ్రహించును.

ము:—నేవెళ్ళివస్తానమ్మా! పద్మినీ—కుమళ్ళీ రేపువస్తానేం?

(వెళ్ళిపోతుంది)

సరోదేవి:—అమ్మా! పద్మినీ! మరల
నేదో దుఃఖపడుచున్నావు?

పద్మి:—దుఃఖమేమున్నదమ్మా? ఏమీ
లేదే?!

సరో:—తల్లీ! ఎందుకుదాచెదవు? నేను
నిన్ను తీసుకొనిపోయి ఆసూర్యునికిచ్చి
నీ గొంతుకోసితిని.

పద్మి:—అట్లనకమ్మా! అట్లనకుము!

(కీర్తన) మాప్రణయ మెంతగా మన్నిం
పబడునో_ఈప్రపంచమునందెచటచూ
చినగాని—మాప్రణయకథలేకదా?
కావ్యలోకములెల్ల కదలిపోయెడును
కావ్యనాయకులసామ్యము తెచ్చుకొనును
మాప్రణయ మెంతగా॥
అల్లసీతారాములందురో — మాప్రేమ
చెల్లదే! సామ్యమ్ము చెందునే
ఎల్లగుండెలలోన—యినరాజుపద్మినీ
వల్లిప్రేమముతల్లడిల్లిపోవుదురంచు
మాప్రణయ మెంతగా॥

సరో:—అమ్మా! ఏపూటకాపూట మీ
మేనత్తకొడుకు బంభరుడు కాళ్లు బల
పములు కట్టినట్లు తిరిగిపోవుచున్నాడు
నిన్ను సూర్యునికిచ్చినను అతని ప్రేమ
సముద్రమున కాటులేకుండ నున్నది

పద్మి:—అమ్మా! బంభరునకూ, మార్తాండ
దేవునకూ సాటియెక్కడ??

(పాట) పొడుపుకొండ శిఖరమ్ముల
కొమపురత్నములగనులకు
ప్రభువునీరజాతబంధుడూ
అడవిలోని అకులలము
లచటిపచ్చివెచ్చపూలు
ఉత్సవమ్ముగాగజూచు
ఉరియయీతడూ
కాలమునకు రాజతండు
గోళములకు నేతయతడు
వ్రాలియాకసమ్ముతిరిగి
వచ్చునాతడూ
రెండుపాదలమీదతిరిగి
గండుతనము సేసినట్లు
మెండుగాన హంకరించు
మిండడీతడూ—

సరో:—అమ్మా! యీసూర్యదేవుని చేసు
కొని నీవేమిసుఖపడుచుంటివి?

పద్మి:—అమ్మా! మీఅందరకూ ఎట్లున్న
దోగాని నాకుమాత్రము బాగుగనే
యున్నది.

(పాట) అనంతసుఖభాగినీ—నే-
ననంతసుఖభాగినీ
అనంతజగముల్ ప్రణామములుగా
సనాథుడగు భానునీసుహాంగినను
నేనంతసుఖభాగినీ॥

సరో:—అమ్మా! నాకెందుకుగాని నీభర్త
ను మనయింటికి రమ్మని, శరల్లక్ష్మి
చేత కబురంపించినాను. ఆయన శర
ల్లక్ష్మిమాట పెడచెవినిబెట్టి మనకేనో
చెప్పుమని హేమంతలక్ష్మిని పంపించి
నాడట. ఆమె నిన్ననో, మొన్ననో
వచ్చినది! నేడు మనయింటికి రావ
చ్చును.

పద్మి:—హేమంతలక్ష్మి ఎవరమ్మా? —
ఓహో! అవిడా??

సరో:—అవిడే!! నీవివాహమునకు వచ్చి
నానా ఘోరములుచేసి పోయినది.
గీ॥ అడుపడుచుల కట్నమ్ములంచునలక
తీర్చలేదంచు, చీరలుతెచ్చుటకును
పీలికలుతెచ్చినారంచు, పెద్దతగవు
పెంచిరగడచేసిన, నిప్పుపెట్టియామె॥

పద్మి:—అమ్మా! ఆమె ఎందుకువచ్చినది?
అయినచో వారు మనకనుకూలముగా
లేరన్నమాటే!

సరో:—అదేదో క్రొత్తవిషయమువలెచెప్పుచున్నావు!

(పాట) పండుగకదాయని కబురంపినన్
సంక్రాంతిపండుగకదాయనికబురంపినన్
పచ్చని మండిగముఁ తొక్కి మన్నించుటలేదు. గండుహేమాంగనన్ దగవుకై
పంపుము — పండుగకదాయని—

పద్మ:-అమ్మా! నాయదృష్టమునకు నీవేమి చేసెదవు? అదిగో ఎవరోవచ్చుచున్నారు! ఆమెయేనా??

సరో:- ఆమెయే! ఇంకెవరున్నారు?

పద్మ:- అమ్మా నీవు మొదటనే కట్టివిరుపుమాటలు మాటాడకుము. ఈమె పోయి వారికీమాటలు చేరవేశినచో అగ్నిహోత్రములో నేయిపోసినట్లగును.

* Pause *

సరో:- రావమ్మా! రా! యీతామరాకు మీద కూర్చుండుము.

హేమంతలక్ష్మి:- మాకంతగౌరవమెందుకమ్మా??

పద్మ:- అదేమిమాట??

ఉ॥ నాపతివద్దనుండి లలనామణి! వచ్చితి నీకుగౌరవం-బేపగిదిన్ బొనర్చుటకు నింతయుఁజాలుదుమే? త్రిలోకర-క్షాపతియైన నాదుపతిగారిగృహంబున క్షేమమా? నిను- శ్రీపతిమూర్తి యైన సతిచెల్వున పంపుమెచాలు! లక్షలా!

హేమంత:- మాటలుచూచినచో కోటలు దాటునుగాని అసలులోనే అర్థానుస్వారము!

సరో:- ఏమమ్మా! ప్రథమకబళముననే మక్షికాపాతమన్నట్లు అప్పుడే ప్రుల్లవిరుపుమాటలు మొదలిడినావు?

హేమంత:— అదిగో! నీదగ్గరనున్నదేయిది? గడపత్రొక్కితినో లేదో — అప్పుడే తిట్టుటకారంభించినావు? నీయింటికి వచ్చుటయే తప్పు! నేను పోవుచున్నానులే!

పద్మ:—అంతలోనంతకోపమెందుకమ్మా?

హేమం:— క్రింద నెసరుపెట్టి పైనినీళ్లు జల్లినట్లున్నది! తల్లిచేత మాటలనిపించుము! నీవు సర్దినట్లు మాట్లాడుము. ఏదో మీఅత్తవారు పోయిరమ్మనగా వచ్చినందుకు మంచి ప్రాయశ్చిత్తమే చేయుచున్నారు!

పద్మ:- తల్లీ! మేమేమియుననలేదు అన్నచో క్షమింపుము.

హేమం:- (కీర్తన) క్షమింపవలయున్ జౌనా! క్షమింపవలయున్ క్షమాగుణమునీపుట్టింటిది అక్షమంబునాదగు గుణములలోనిది ॥క్ష॥
ఇదెందుకలదా? భర్తల గృహముల నుండియు వచ్చినవారితో వాదులు పెంచుట క్షమింపవలయున్ ।—

సరో:- తగువుముందూ — తాను వెనుకా

పద్మ:- అమ్మా నీవు రగడపెంచకుము. తల్లీ! హేమంతలక్ష్మీ! ఆమెపెద్దది. మతిలేనిది. మాఅత్తవారేమిచెప్పమన్నారో దయచేసిచెప్పుము- నేనువిందును.

(కీర్తన) పుట్టింటిలోనే వేగిపోనేలిఖించెనా గట్టుచేర్చునో నన్ను కన్నారబ్రహ్మ
ఇట్టి నిరతము స్వామి ఎప్పుడువచ్చునో యంచు - గట్టిగా ప్రాణములు పట్టుకొని బ్రతుకుదును ॥పుట్టిం॥
ఒకనవ్వునవ్వెనా ఒకమాటయాడెనా ప్రకటాగ్ని సాక్షిగా పెండ్లియాడిన నన్ను - తనకడకు గొనిపోవునా? నా స్వామి-దహనమందేఉంచునా?॥పుట్టి

హేమం:—మీరుచేతులార చేసుకున్నారు! ఆయనకు పెండ్లినాడు మీరిత్తు

మన్న కట్నములేమిచ్చినారు? వంద చెరువులయావిరినిత్తుమనియు, ఛాయాదేవికి వృక్షములు వేసిపెట్టుదుమనియు చెప్పినమాటలు నిలబెట్టుకొనలేకపోయినారు?

సరో:—అమ్మా! నేనేమి సముద్రమునా? మహాతటాకమునా? ఇంతవరకూ నేనెప్పటికప్పుడు అప్పులలో మునిగియే యున్నాను! ప్రతివేసంగిలో రక్తమాంసములుపోయి బురదపడిన నాలోనిచెమ్మగూడ ఆయనబాకీక్రిందనే చెల్లగట్టుచున్నాను. ప్రతిగ్రీష్మర్తున మాకు చచ్చినంత పాటగుచున్నది. ఆయనకట్నము నప్పుదీర్చుటకే నాభర్త ఎప్పుడును పరదేశవాసియై యున్నాడు.

(కీర్తన) ఆ మొగిలుబ్రతిమాలి-యీ మొగిలు బ్రతిమాలి — ఎన్నియప్పులు తెచ్చినా వందవర్షలలోన పదితొమ్మిదులునీరు- పడకున్ననేమానొకో — ఉన్నంతలో దాచుకొన్నామట్టే - ఓడ్చిచిన్నబిందువుకూడ చేర్పింతుగా - ||ఆమొగిలు||

నానాలుగొడ్డులందు ఎవరినో బ్రతిమాలి బొమాలిచెట్లు వేయించితిని - తాటిబోదలు _ ఈతపీకలు మొలుచునే కొని మరియొక చెట్టు మొలుచుటలేదు- నాచేతనైనంతయు చేయుచునే ఉన్నాను.

హేమం:— ఆ చెల్లైనాయెను! సరిగానున్నవా? ఎప్పటికప్పుడే ఏచుకపోయినట్లేయుండును.

పద్మ,- మేమెంత జాగ్రత్తగానున్నను, ఆయీతపీకలే పలుదోము పుల్లలుగానెత్తుకొనిపోవుచున్నారు. తాటిమొక్కలు వేయకముందే తేగలకొరకు పెల్లగించుకొని పోవుచున్నారు. ఈ జనము పట్టిగర్భదరిద్రము! పట్టియినుకతో పండ్లుతోముకొని లేతే తాటియాకులతో నాలుకలు గీసుకొందురు.

హేమం:- అవియన్నియు నాకు తెలియదు ఛాయాదేవికి మీరన్నచో నోడలు మండిపోవుచున్నది. కాసంత చల్లగా కొంచెము నీడ చేసిపెట్టుమనగా చేసిపెట్టలేదు!

పద్మ:- అమ్మా శాంతించుము!

హేమం:- శాంతించుము! శాంతించుము శాంతించక మీమీదబడి నమలిమ్రింగినానా? అక్కడకీ - మీరు శాంతియొక్క అవతారములు- నేనుమంటల మారిని!

పద్మ:- తల్లీ అట్లెవరందురు? నీవు చల్లని దేవివి! (పాట)

—చల్లనిముత్యాలే - నీతనువు వెల్లని రత్నాలే పల్లాకినుచ్చులా పల్యాణపరిఢవము పల్లానిచేమంతి పడతీముంగురులే
||చ|| గుమ్మాడి వికసించునే నీతాకు సొమ్మసిల్లాచేయునే తుమ్మెద నీయింట తూగాడు అల్లాడు కమ్మాపూదావిచొక్కమ్మైననీయూర్పు||చ||

సెనగపూచినది! నీచల్లని స్పర్శచేత జిహ్వేంద్రియము జవ్వమనిపించు చున్నది నీవు చల్లనిదానవు కావని యెవరందురు?

హేమం:- మీ అమ్మతో చెప్పను. నేను మిమ్మును మీఅత్తవారితో నెంత పొసగునట్లు నచ్చచెప్పితినో మీకేమి తెలియును?

పద్మ:- ఔనమ్మ! మీవంటివారిదయ లేక నే యీమాత్రమైనను సుఖపడుతున్నానా?

హేమం:— సంక్రాంతిపండుగకు నీభర్త మీ యింటికివచ్చుటకు వీలులేదన్నాడు ఇంకనూమీకు పదిగ్కెర్నపర్తుల అప్పు బాకీవున్నారట! అది చెల్లించినగాని రానన్నాడు!

సరో:— నానా కష్టములుపడి తొంబది సంవత్సరములు తాగుటకు చిట్టెడు నీరైనలేక యీసంబంధము చేసికొన్నది మొదలు అప్పకూడపుట్టక చచ్చిపోవుచున్నాను. మాకిది ఒక్కతెయే కూతురు దానిసుఖముకొరకు మాసుఖమునుగూడ నిరాకరించినాను. ఇంక పదియేండ్లలో నున్నదికదా!

(కీర్తన) (Chorus)

తానువచ్చికులాంగనన్ కొంచుపోరాదో?
లోకమందుమరెవ్వరేభార్యవీడుదురో॥
॥తాను॥
ఇంకనొక్కపదేడులే తనఅప్పచెల్లు
పంకజాతగృహాలకున్ తైకొంచుపోను
రాదో ॥తాను॥

(అల్ ఇండియా రేడియోవారి అనుమతిపై.)


## శ్రీ కృష్ణా ఫోటో స్టూడియో & స్టోర్సు

మెయిన్‌రోడ్: కాకినాడ.

మావద్దఫిల్ముకొన్నవారికి డెవలెప్‌మెంటు ఉచితం

ఎల్లవేళలయందు! నవీనపద్ధతులమీద

ఏసైజులోకావలసిన ఆసైజులో మీఫోటోలు అతి త్వరితముగా, అతి అందముగా, స్వాభావసిద్ధముగా మిక్కిలి చౌకధరకు తీసియిచ్చెదము.

ఎలక్ట్రిక్ ప్రాసెస్‌మీద శాస్త్రీయముగా రీటచ్చింగ్ అవసరంలేకుండా తయారుచేయబడును. అన్నిరకముల కెమేరాలు, ఫిల్ములు, సామానులు రైల్వేచార్జిలు, వి. పి. ఖర్చులు అవసరంలేకుండా చిల్లర, టోకుగూడా ఇవ్వబడును.

ఒక్కమారు మాస్టూడియోచూచిన మీకు విడవరని మానమ్మకం.

Source: Press Academy Website, Sramajeevi, 1941

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/